క్లుప్తంగా

రామాలయ నిర్మాణానికి భూమిపూజ


భూమిపూజ కార్యక్రమంలో గ్రామస్తులు

రావికమతం: పి.పొన్నవోలు శివారు కుముం దానిపేట గిరిజన కాలనీలో రామాలయ నిర్మా ణానికి భూమిపూజ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఇక్కడ కాలనీ వాసులు స్వచ్ఛందంగా రూ.2 లక్షల విరాళాలు సేకరించారు. దీనికి పలువురు సహాయ సహ కారాలు అందించడంతో ఆలయ నిర్మాణానికి సంకల్పించారు. రుత్విక్‌లు, గ్రామ అర్చకుల సమక్షంలో భూమిపూజ కార్యక్రమం సం దడిగా నిర్వహించారు. సర్పంచ్ విరోది రాజా రావు, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

నిత్యావసర సరకుల అందజేత


నిత్యావసర సరుకులు అందిస్తున్న దృశ్యం

గొలుగొండ: పల్లావూరు గ్రామానికి చెందిన కిడ్నీ బాధితుడు పి.లోవరాజుకు బీజేపీ నాయకులు ఆదివారం నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. లోవరాజు కిడ్నీ వ్యాధితో చాలా రోజులుగా బాధపడుతున్నాడు. దాంతో నెల రోజులకు సరిపడే సరకులు, నగదు పార్టీ మండలాధ్యక్షుడు చందక గౌరినాయుడు ఆధ్వ ర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఇటువంటి వారికి సేవ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జగ న్నాథం, సాంబశివరావు, రాజు, సత్యసాయి ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

ఇష్టపడి చదవాలి


అవగాహన కల్పిస్తున్న గ్రంథాలయ అధికారి దమయంతి

నర్సీపట్నం: విద్యార్థి దశ నుంచే చదవటం అల వాటుగా చేసుకోవాలని గ్రంథాలయ అధికారి పి.దమయంతి విద్యార్థులకు సూచించారు. ఆదివారం స్థానిక గ్రంథాలయంలో చిల్డ్రన్ క్లబ్ నిర్వహించారు. చదవడం మాకిష్టం అనే కార్య క్రమంపై చిన్నారులకు అవగాహన కల్పిం చారు. బొమ్మల ఆధారంగా నీతికథలను బోధించారు. మాస్ రీడింగ్ వల్ల స్వచ్ఛత, ఉచ్చారణ అలవడుతుందన్నారు.

జలజీవన్ మిషన్ పనులకు భూమిపూజ


భూమి పూజ చేసి పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ పడాల హైమ

మాడుగుల రూరల్: చీడికాడ మండలం తుని వలస గ్రామ శివారు వింటిపాలెంలో జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా ఇంటింటి కుళాయి కనెక్షన్ల నిమిత్తం సర్పంచ్ పడాల హైమ శ్రీను ఆదివారం భూమిపూజ చేసి పనులు ప్రారంభిం చారు. డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనా యుడు కృషితో ఇక్కడ 30 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకు నిర్మాణం, పైపులైను పనులకు రూ.30 లక్షలు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎంకు కృతజ్ఞతలు తెలి పారు. వైస్ ఎంపీపీ ధర్మిశెట్టి స్వాతి, కొండ బాబు, ఉప సర్పంచ్ విస్సారావు జయలక్ష్మి, నాగేశ్వరరావు, వార్డు సభ్యులు నానాజీ, సిరసప ల్లి నాగేశ్, వలంటీర్లు పాల్గొన్నారు.

బస్సు యాత్రపై సమావేశం నేడు

అనకాపల్లిటౌన్: స్థానిక రింగ్‌రోడ్డు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటలకు జోనల్ పరిధిలో పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకిరామ రాజు ఆది వారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 9న స్థానిక ఎన్టీఆర్ క్రీడామైదానంలో జరిగే సామాజిక సాధికార బస్సుయాత్రపై సమావే శంలో చర్చించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మంత్రి గుడి వాడ అమర్‌నాథ్ విచ్చేయనున్నట్లు తెలిపారు.

ఓటర్ల సవరణలో నిర్లక్ష్యం వద్దు


మాకవరపాలెం: ఓటరు జాబితా పరిశీలిస్తున్న ఆర్డీవో జయరాం


రావికమతం: బీఎల్వోలతో మాట్లాడుతున్న ఆర్వో ప్రమీలా గాంధీ


కోటపాడు: చౌడువాడలో ఓటరు నమోదు శిబిరాన్ని పరిశీలిస్తున్న సూపర్‌వైజర్ రామచంద్రమూర్తి

- నర్సీపట్నం ఆర్డీవో జయరాం
- ప్రత్యేక ఓటరు నమోదు శిబిరం పరిశీలన

మాకవరపాలెం: ఓటర్ల సవరణ, నమోదులో నిర్లక్ష్యం చేయొద్దని నర్సీపట్నం ఆర్డీవో జయరాం బీఎల్వోలను ఆదేశించారు. మండలంలోని కొండ లఅగ్రహారం, బయ్యవరం, తదితర పోలింగ్ కేం ద్రాల్లో నిర్వహించిన ప్రత్యేక శిబిరాలను ఆయన ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎ ల్వోలకు పలు సూచనలు చేశారు. ప్రత్యేక శిబిరం లో 208 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ ప్రసాద్ ఆయనకు వివరించారు. మండలంలోని 47 పోలింగ్ కేంద్రాల పరిధిలో ప్రత్యేక శిబిరాలు నిర్వ హించగా, ఓటరు కార్డుల్లో ఇంటి నంబర్ల నమో దుకు 157, కొత్త ఓటు హక్కు కోసం 51 దరఖా స్తులు వచ్చాయన్నారు.

ఓటరు జాబితా పక్కాగా ఉండాలి

రావికమతం: ఓటరు జాబితా పక్కాగా తప్పులు లేకుండా ఉండాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రమీలా గాంధీ బీఎల్వోలకు సూచించారు. శని,ఆ దివారాల్లో ఓటరు జాబితా సవరణలు, చేర్పులపై స్పెల్ డ్రైవ్ నిర్వహించారు. కొత్తకోట బూత్‌ను ఆమె ఆదివారం సాయంత్రం సందర్శించి ఓటరు జాబి తాను క్షుణ్ణంగా పరిశీలించారు. చేర్పులు, తొలగిం పులు, ఫారం -7 వంటి అవకాశాలను ప్రజలకు వివరించాలన్నారు. వచ్చే ఎన్నికలకు తప్పులు లేని ఓటరు జాబితా సిద్ధం కావాలన్నారు. ఆమె వెంట తహసీల్దార్ మహేశ్వరరావు, వీఆర్వో లక్ష్మి, బీఎ ల్వోలు ఉన్నారు.

మాడుగుల రూరల్: ప్రత్యేక ఓటరు శిబిరాలు ఆది వారం కొనసాగాయి. మాడుగులలో ఓటరు నమోదు కేంద్రాన్ని తహసీల్దారు పి.వి.రత్నం, ఎన్ని కల సీనియర్ సహాయకుడు పూర్ణయ్య, ఆర్ఐలు నాగేశ్వరరావు, వెంకటేశ్, వీఆర్వోలు పర్యవేక్షిం చారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో శని వారం కొత్తగా ఓటు హక్కు నమోదుకు 161, ఓటర్ల తొలగింపునకు 38, తప్పుల సవరణకు 65 దరఖాస్తులు వచ్చాయి. రెండో రోజు ఆదివారం కొత్తగా ఓటుహక్కు నమోదుకు 201, ఓట్ల తొలగిం పునకు 42, తప్పుల సవరణకు 99 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దారు తెలిపారు.

దేవరాపల్లి: మండలంలో ఓటర్ల నమోదు ప్రక్రి యను నియోజకవర్గ ఎలక్ట్రోల్ అధికారి జె. మాధవి ఆదివారం పరిశీలించారు. రైవాడ, దేవరాపల్లి, తది తర పోలింగ్ కేంద్రాల వద్ద బీఎల్వోలకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. అనంతరం రెండు రోజుల పాటు ప్రత్యేక ఓటరు నమోదు శిబిరంలో వచ్చిన దరఖాస్తుల వివరాలను తహసీల్దారు ఎం .లక్ష్మిని అడిగి తెలుసుకున్నారు.

కె.కోటపాడు: మండలంలో 62 పోలింగ్ బూత్‌ల వద్ద ఆదివారం ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కేంద్రాల వద్ద బీఎల్వోలు దరఖాస్తులను స్వీకరించారు. కె.కోటపాడు, చౌడువాడ, గొండుపాలెం, గుల్లేప ల్లి, పైడంపేట గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలను సూపర్‌వైజర్ రామచంద్రమూర్తి పరిశీలించారు. మృతుల ఓటుహక్కు తొలగించేందుకు వారి కుటుంబ సభ్యులకు నోటీసులను జారీ చేసినట్లు చౌడువాడ బీఎల్వోలు ఆర్.సత్యవేణి, రామాంజలి వివరించారు.

బాణసంచా తయారు చేస్తే చర్యలు


సీఐ మహమ్మద్


సీఐ శ్రీనివాసరావు

రావికమతం: దీపావళి పండగ నేపథ్యంలో జనావాసాల మధ్య బాణసంచా నిల్వ ఉంచినా, తయారు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని కొత్త కోట సీఐ సయ్యద్ ఇలియాస్ మహమ్మద్ హెచ్చరించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గతంలో మేడివా డలో దీపావళి మందుగుండు సామగ్రి పేలి ఇద్దరు మృతి చెందిన విషయం తెలిసిందే అన్నారు. అటు వంటి ప్రమాదాలకు తావులేకుండా ముందస్తుగా తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎవ్వరైనా చట్ట విరుద్ధంగా మందుగుండు సామగ్రి తయారు చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రమాదాలు లేని మతాబుల విక్రయానికి అన్ని అనుమతులు తీసుకుని ఊరికి దూరంగా తగిన జాగ్రత్తలతో స్టాల్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

అనుమతి లేని బాణసంచా అమ్మకాలు నిషిద్ధం

చోడవరం రూరల్: దీపావళి పండగ సందర్భంగా ఎలాంటి ముందస్తు అనుమతులు పొం దకుండా బాణసంచా తయారు చేయడం లేదా అమ్మకాలు సాగించడం నిషిద్ధమని చోడవరం సీఐ బి.శ్రీనివాసరావు హెచ్చరించారు. ఆదివారం రాత్రి ఆయన మాట్లాడుతూ పోలీస్, అగ్నిమాపక, రెవెన్యూ అధికార వర్గాల నుంచి అనుమతి లేకుండా బాణసంచా తయారు చేయడం లేదా అమ్మకాలు సాగించడం చట్టరీత్యా నేరమ న్నారు. ఆసక్తి ఉన్న వారెవరైనా ముందస్తుగా అనుమతులు పొందాలని సూచించారు.

ఆశాజనకంగా కంది పంట


పాపంపేటలో పూత దశలో కంది పంట

రోలుగుంట: మండలంలోని పలు గ్రామాల్లో కంది పంట ఆశాజనకంగా ఉంది. కొవ్వూరు, పడాలపా లెం, వడ్డిప, పాపంపేట తదితర గ్రామాల్లోని మెట్ట భూముల్లో 60 ఎకరాల విస్తీర్ణంలో సాగు చేశారు. అడపాదడపా కురిసిన వర్షాలతోపాటు వాతావరణం అనుకూలంగా ఉండడంతో ప్రస్తుతం పూత దశలో ఉంది. పది రోజుల్లో గింజ కడుతుందని, ఈ ఏడాది పంట కలిసొస్తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ పం టకు పెద్దగా పెట్టుబడితో పని లేదు. విత్తనాలు చల్లే ముందు దుక్కు మినహా తర్వాత ఏవిధమైన పెట్టుబడులు పెట్టనవసరం లేదు. పెట్టుబడులు పోను దిగుబడులు ఆధారంగా ఖర్చులు వస్తాయని రైతులు చెబుతున్నారు.

అ'పూర్వ' సమ్మేళనం


నరసింగబిల్లి జెడ్పీ హైస్కూల్ 2007-08 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు

కశింకోట: నరసింగబిల్లి జెడ్పీ హైస్కూల్లో 2007-08 విద్యా సంవత్సరంలో టెన్త్ చదివిన పూర్వ విద్యార్థుల తొలి సమ్మేళనం విసన్నపేటలోని పడమటమ్మ లోవలో ఆదివారం ఘనంగా జరిగిం ది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు కలుసుకు ని, పరస్పరం పలకరించుకుని పాత జ్ఞాపకాలు నెమరువేసుకున్నారు. ఆట, పాటలతో ఆనందంగా గడిపారు.

ఆకుకూరలతో ఆరోగ్యం

అనకాపల్లిటౌన్: ఆరోగ్యంగా జీవించాలంటే ఆకుకూ రలు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలని కిమ్స్ ఐకాన్ ఆస్పత్రి కార్డియాలజిస్టు గణేష్ తెలిపారు. స్థానిక జార్జిక్లబ్ ఆవరణలో వాకర్స్‌క్లబ్ అధ్యక్షుడు యల్లపు శివ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్‌ను ఆదివారం నిర్వహించారు.

నెరవేరిన గడపగడపకు హామీ

- రూ.65 లక్షలతో సీసీ డ్రైనేజీలు పూర్తి
- గణేష్, దళిత కాలనీలో ఏర్పాటు


దళిత వాడలో పూర్తయిన సీసీ డ్రైనేజీ


మాడుగుల పట్టణం గణేష్ కాలనీలో సీసీడ్రైనేజీ నిర్మాణం

మాడుగుల: వర్షం కురిస్తే కాలనీల్లో మురుగు చేరి దుర్గంధం వెలువడేది. ఆ బాధను భరించలేక గత పాలకులకు మొరపెట్టుకున్నా పట్టించుకున్న పాపాన పోలేదు. ఈ నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ అధికారం లోకి వచ్చిన తర్వాత డిప్యూటీ సీఎం బూడి ముత్యా లనాయుడు చొరవతో వారి కష్టాలకు మోక్షం కలిగిం ది. మాడుగుల పట్టణంలోని గణేష్ కాలనీతోపాటు దళిత వాడలు దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాం ధీ హయాంలో 40 ఏళ్ల క్రితం ఏర్పడ్డాయి. అప్పటి నుంచి ఈనాటి వరకూ డ్రైనేజీ వ్యవస్థ లేక కాలనీ వాసులు నానా ఇబ్బందులు పడేవారు. ఇళ్లలో వాడుక నీరు బయటకు పోయే మార్గం లేక రోడ్డుపై నిల్వ ఉండటం వల్ల మురుగు పేరుకుపోయి దోమలకు ఆవాసంగా మారేది. దాంతో కాలనీ వాసులకు రాత్రిళ్లు కంటిమీద కునుకు ఉండేది కాదు. ఈ రెండు కాలనీల్లో 1,600 మంది ప్రజలు గతంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సీసీ డ్రైనేజీలు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఆ మేరకు రూ.65 లక్ష లతో డ్రైనేజీల నిర్మాణాలు పూర్తి చేశారు. ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు చేయనున్నారు. దీంతో కాలనీ వాసులు తమకు 40 ఏళ్ల నాటి కల ఫలించిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

మా కష్టాలు తొలగనున్నాయి

మా కాలనీలో వర్షం కురిస్తే మురుగు ఇళ్ల లోకి చేరేది. దాని నుంచి వచ్చే దుర్వాసన భరించలేకపోతున్నాం. కాలనీ అంతా బుర దమయం.. వీధుల్లో తిరిగలేని పరిస్థితి ఉం ది. డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనా యుడు కృషి ఫలితంగా ఈ కష్టాలు తొలగ నున్నాయి.

–పోతల దుర్గ, గణేష్ కాలనీ, మాడుగుల

పరిశుభ్రంగా కాలనీ...



నా చిన్ననాటి నుంచి కాలనీలో మురుగు ఇబ్బం దులున్నాయి. డిప్యూటీ సీఎం కృషి ఫలితంగా నాలుగు చిన్న డ్రైనేజీలతోపాటు ప్రధాన డ్రైనేజీల నిర్మాణం పూర్తయింది. కాలనీలో మురుగు పాల గెడ్డలోకి మళ్లించారు. దీంతో కాలనీ పరిశుభ్రంగా దర్శనమిస్తోంది.

– సయ్యపురెడ్డి సత్తిబాబు, గణేష్ కాలనీ, మాడుగుల

కష్టాలు తెలిసిన నాయకుడు



మాడుగుల పట్టణంలో ఎక్కడ చూసిన సీసీ డ్రైనేజీలు దర్శ నమిస్తున్నాయి. చాలా ఆనం దంగా ఉంది. 40 ఏళ్లుగా కలగా మిగిలిన గణేష్ కాల నీతోపాటు స్థానిక దళిత వీధుల్లో లక్షలాది రూపా యలతో సీసీ డ్రైనేజీల నిర్మించారు. మా కష్టాలు తెలిసిన నాయకుడు డిప్యూటీసీఎంకు రుణపడి ఉంటాం.

– పోలిమేర చిన్నారావు, మాడుగుల

కనకదుర్గ ఆలయానికి వెండి శఠగోపం అందజేత


వెండి శఠగోపాన్ని అర్చకునికి అందిస్తున్న అప్పారావు దంపతులు

అనకాపల్లిటౌన్: గవరపాలెం సతకంపట్టు కనకదుర్గమ్మ ఆలయానికి ఆదివారం కర్రి అప్పారావు లలితశివజ్యోతి దంపతులు సుమారు రూ.లక్ష విలువ చేసే వెండి శఠగోపాన్ని ఆలయ ప్రధాన అర్చకు లు బోగారపు వెంకటరమణకు అందించారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి వెండి శఠ గోపాన్ని అందించాలనుకున్నామని, కాస్త ఆలస్యం జరిగిందన్నారు. అనంతరం అప్పారావు దంపతులను కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పీవీ రమణ, నిర్వాహకులు కాండ్రేగుల నాయుడు, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కర్రి సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ సామాజిక భవనానికి రూ. 5 లక్షల మంజూరు

డిప్యూటీ సీఎం బూడిని సత్కరించిన ఎస్సీ నాయకులు


డిప్యూటీ సీఎం బూడిని సత్కరిస్తున్న కోరుకొండ చెల్లంనాయుడు తదితరులు

మాడుగుల: మండలంలో పోతనపూడి పంచాయతీ శివారు కొండయ్యపాలెం ఎస్సీ కాలనీలో సామా జిక భవన నిర్మాణానికి డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు రూ.5 లక్షలు మంజూరు చేశారు. ఈ మేరకు పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి కోరు కొండ చెల్లంనాయుడు ఆధ్వర్యంలో ఎస్సీ నాయ కులు ఆదివారం దేవరాపల్లి మండలం తారువ క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ సీఎం బూడికి దుశ్శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సం దర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. రానున్న కాలంలో ఎస్సీ కాలనీల రూపురేఖలు మారుస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఇల్లంగు మహాలక్ష్మినాయుడు, చిక్కాల అప్పారావు, శ్రీను, బుల్లబ్బాయి తదిత రులు పాల్గొన్నారు.

అంతర పంటలతో అదనపు ఆదాయం


పాతవలసలో మామిడిలో అంతర పంటగా బరబాటి

కె.కోటపాడు: అంతర పంటల సాగుపై గ్రామాల్లో రైతులు ఆసక్తి చూపుతున్నారు. మండలంలో మెట్ట ప్రాంతాల్లో ఎక్కువగా మామిడి తోటలు సాగులో ఉన్నాయి. ఈ పంట కాపు ఏటా ఫిబ్రవరి నుంచి జూన్ నెల వరకు ఉంటోంది.

ఆ తర్వాత మామిడి తోటల మధ్య ఖాళీ స్థలాల్లో కూరగాయల సాగు చేస్తున్నారు. ఇలా తక్కువ కాల వ్యవధిలో దిగుబడి వచ్చే అంతర పంటలతో అదనపు ఆదాయం పొందుతున్నామని రైతులు చెబుతున్నారు. పాతవలస, పింద్రంగి, మర్రివ లస, గొట్లాం, సూదివలస, బోట్టవానిపాలెం, కె.సంతపాలెం, తదితర గ్రామాల్లో బరబాటి, బెం డ, వంగతోట, టమాటా పంటలను 40 ఎకరాల్లో సాగు చేస్తున్నారు.

సుపథ ప్రతిభ పరీక్షలకు విశేష స్పందన


విజేత విద్యార్థులతో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కిలపర్తి భాస్కరరావు

దేవరాపల్లి: తెలుగు భాషలో మాధుర్యాన్ని మరువ లేమని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కిలపర్తి భాస్కరరావు అన్నారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో మండల స్థాయి సుపథ ప్రతిభ పరీక్షలు నిర్వహించారు. ఈ పోటీ లకు 30 పాఠశాలల నుంచి 301 మంది బాలబాలి కలు హాజరయ్యారు. ప్రాథమికోన్నత, ఉన్నత స్థాయిల్లో పద్య, శ్లోక పఠనం, దేశ భక్తి గేయాలు, వ్యాస రచన, వేద పఠనం, శ్రీకృష్ణ చరితామృతం, శ్రీమద్రామాయణం, క్విజ్, తదితర అంశాల్లో పోటీలు నిర్వహించారు. ఆయా విభాగాల్లో గెలు పొందిన విద్యార్థులకు భాస్కరరావుతోపాటు సుపథ రూపకర్త యు.వి.ఎస్ రాజు ధ్రువపత్రాలు ప్రదానం చేశారు. అనంతరం యు.వి.యస్. రాజును శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో ఉమామహేశ్వరి, ఆలయ ధర్మకర్త వరదపురెడ్డి లలితాప్రసాద్, జగద్గురు పీఠం, సుపథ బృంద సభ్యులు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీతకు సన్మానం


జగన్మోహన్‌ను సన్మానిస్తున్న ఏపీటీఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి వెంకటపతిరాజు

మాడుగుల రూరల్: జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత సూర్రెడ్డి జగన్మోహన్ సేవలు ప్రశంసనీయమని ఏపీటీఎఫ్ రాష్ట్ర పూర్వ కార్య దర్శి సిహెచ్. వెంకటపతిరాజు(వేణు) అన్నారు. సెప్టెంబరు 5న జిల్లా ఉత్తమ ఉపాధ్యాయు అవార్డు పొందిన కె.జె.పురం జెడ్పీ హైస్కూలు ఆంగ్ల ఉపాధ్యాయుడు జగన్మోహన్‌కు ఆదివారం ఎం.కె.వల్లాపురం పాఠశాలలో సన్మాన సభ ఏర్పాటు చేశారు.

ఉపాధ్యాయ సమస్యలపై చిత్తశుద్ధితో కృషి

శాసనమండలి సభ్యుడు పాకలపాటి రఘువర్మ


సంఘ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రఘువర్మ


అధ్యక్ష, కార్యదర్శులు శేషుకుమార్, మధుకృష్ణ

చోడవరం రూరల్: ఉపాధ్యాయ సమస్యల పరిష్కా రానికి ఏపీటీఎఫ్ చిత్తశుద్ధితో కృషి చేస్తుందని శాసనమండలి సభ్యుడు పాకలపాటి రఘువర్మ అన్నారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో మండల ఏపీటీఎఫ్ సర్వజన సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాల్లో ఏపీటీఎఫ్ చరిత్ర చెప్పుకో దగ్గదన్నారు. సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్య దర్శి బి.వెంకటపతిరాజు మాట్లాడుతూ సంఘ పరంగా సాధించిన విజయాలను వివరించారు. అనంతరం మండల శాఖ నూతన కార్యవర్గ ఎన్నిక లను రాష్ట్ర ఉపాధ్యక్షుడు తమరాన త్రినాథ్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.మహాలక్ష్మినాయుడుల పర్యవేక్ష ణలో నిర్వహించారు.

నూతన కార్యవర్గం ఇదే

మండలాధ్యక్షుడిగా గొర్లె శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా కె.మల్లేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా కె.శ్రీనివాసరావు, ఎ.గిరిబాబు, కె.వెంకటరావు, పి.వరలక్ష్మి, కార్యదర్శులుగా ఎస్.ఎస్.భాస్కర రావు, పి.ఈ.వి.సత్యనారాయణ, బి.నాగరాజు, బి.వి.విజయకుమార్, ఎస్.రమణమ్మలను ఎన్నుకున్నారు. జిల్లా కౌన్సిలర్లుగా ఎవ. ఎస్.ఎన్.మూర్తి, కె.గౌరీశంకర్, డి.వి.విరమణి, ఎం.రఫీ, బి.వి.కె కిషోర్, ఆర్.చిరంజీవి, ఎస్. నూకాచారి, జె.అనురాధ, ఎస్.ప్రభాకర్, పి.సూ ర్యనారాయణ, ఎం.వి. లక్ష్మిలను ఆడిటర్లుగా కె.అ ర్జునరావు, డి.సింహాచలం నాయుడు, ఎం.చంద్ర మౌళితోపాటు మరో 15 మందిని కార్యవర్గ సభ్యు లుగా ఎన్నుకున్నారు.

ఏపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడిగా శేషకుమార్

బుచ్చియ్యపేట: ఏపీటీఎఫ్ మండల నూతన కార్యవర్గ ఎన్నికలు ఆదివారం వడ్డాది జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగాయి. అధ్యక్ష, కార్యదర్శులుగా బి.శేషుకుమార్, సిహెచ్.మధుకృష్ణలను ఎన్నుకు న్నారు. రాష్ట్ర కౌన్సిలర్ ఎ.ప్రసాదరావు ఎన్నికల పరిశీలకుడిగా వ్యవహరించారు. ఎమ్మెల్సీ పాకల పాటి రఘువర్మ, రాష్ట్ర శాఖ మాజీ కార్యదర్శి బి.వెం కటపతిరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు తమరాన త్రినాథ్, సంఘ జిల్లా కార్యదర్శి ఎస్.దుర్గాప్రసాద్, మండలశాఖ ప్రస్తుత అధ్యక్షుడు బి.దేముడుబాబు, గౌరవాధ్యక్షుడు పి.అయ్యన్న, సీనియర్ నాయకులు జి.టి.కె మూర్తి, నాడు అప్పారావు, ఎం.రామ్మూర్తి, సహనశీల, లక్ష్మి, జగదాంబ పాల్గొన్నారు.

మాడుగుల అధ్యక్షుడిగా బంగారయ్య

మాడుగుల రూరల్: ఏపీటీఎఫ్ మాడుగుల మండల నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎం.కె.వల్లాపురం ఎంపీపీ పాఠశాలలో ఎన్నుకున్నారు. ముఖ్యఅతిథిగా బి. వెంకటపతిరాజు(వేణు), ఎన్నికల పరిశీలకుడిగా జిల్లా ఉపాధ్యక్షుడు ఎం. మహాలక్ష్మినాయుడు వ్యవ హరించారు. మండల గౌరవాధ్యక్షుడిగా పి.ఎస్. ప్రకాష్, అధ్యక్షుడిగా కె. బంగారయ్య, ప్రధాన కార్య దర్శిగా జి. శివకుమార్, ఉపాధ్యక్షులుగా ఎస్.ఎన్. వి.డి. సూర్యనారాయణ, ఇ.వి.ఎస్. అన్నపూర్ణ, ఎస్. జగన్మోన్, బి.ఎస్.వి. ప్రసాదు, కార్యదర్శులుగా ఆర్. జగన్నాథరావు, ఎం. శివాజీ, కె. ఉష, ఎ. బాల కృష్ణనాయుడు, అల్లంగి నాగేశ్వరరావు, జిల్లా కౌన్సి లర్లుగా పి. సూరిబాబు, డి. అనిల్‌కుమార్, పి. శ్రీని వాస్, ఐ.బి.సరోజ, సి.హెచ్.ఎస్.ఆర్ ఆచార్యులు, కోరెడ్డి ప్రసాదులను ఎన్నుకున్నారు.

11న మాదిగల విశ్వరూప సభ

సబ్బవరం: హైదరాబా ద్‌లో ఈ నెల 11న జర గ నున్న మాదిగల విశ్వ రూప మహాసభను విజ యవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గొటివాడ సామ్రాట్ కుమార్ పిలు పునిచ్చారు. మండలం లోని పలు గ్రామాల్లో ఆదివారం కరపత్రాలు పంపిణీ చేశారు. మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా అధ్య క్షుడు నీటిపల్లి ముత్యా లరావు పాల్గొన్నారు.